షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 9 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 9 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 17 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

- సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం
- అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా
- 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారు
- ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ
- మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు

## అసలు మీ స్టాండ్ ఏంటి?



- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు
- 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు
- పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు
- ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు.
- రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం

వరంగల్

వికారాబాద్ కలెక్టర్ దాడి అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. అధికార కాంగ్రెస్– విపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కలెక్టర్‌పై దాడి, మూసి పునరావాసం అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ తేనె తుట్టేను కదిపినట్టయ్యింది. కేంద్రమంత్రి తీరును రాష్ట్ర మంత్రులు తప్పు పట్టారు. అసలు మీ స్టాండ్ ఏంటి.. కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు. పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు. ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆదేశాలతో కిషన్ రెడ్డి మూసి అంశం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి మీ నిద్ర వీడండి. మూసీ కాలువ వాసన చూసిన తర్వాత - మిగతా3లో



## లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

వికారాబాద్

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్‌స్టేష్ నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ - మిగతా3లో

## రెండోసారి కులగణన?

- అప్పట్లో కోట్లు ఖర్చు పెట్టి నిర్వహణ
- కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు
- తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు?
- అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది?
- సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు
- పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు.



హైదరాబాద్

తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు. కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? 2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు. పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు. ప్రభుత్వ, - మిగతా3లో

## నీలికుర్తి వీరసముద్రం చెరువును కాపాడిన ముక్కంటి సాయి చరణ్ తీన్మార్ మల్లన్న టీం సభ్యులు

ప్రలోభాలకు లొంగలేదు

భయభ్రాంతులకు గురి చేసినా భయపడలేదు.....!



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మరిపెడ నవంబరు 16** పట్టు విడువని విక్రమార్కుడిలా పోరాడి నీలికుర్తి వీరసముద్రం చెరువును కాపాడిన ముక్కంటి సాయి చరణ్ పటేల్ తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు నీలికుర్తి వీరసముద్రం చెరువు, ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో వేసిన అక్రమ రోడ్డు తొలగించాలని గత సంవత్సరం నుండి పోరాడుతున్న ముక్కంటి సాయిచరణ్ పటేల్ పోరాటం ఫలించి అక్రమ రోడ్డు తొలగించాలని మహబూబాబాద్ కలెక్టర్ ఆదేశించగా అక్రమ రోడ్డు తొలగింపు పనులు మొదలు పెట్టిన అధికారులు. పెద్ద మనిషిగా చెరువుని కాపాడాల్సిన వ్యక్తే చెరువును కబ్జా చేయడంతో గ్రామ ప్రజలు ఏమి చేయాలో ఎలా చేయాలో తెలియని స్థితిలో ముక్కంటి సాయిచరణ్ పటేల్ ఆధ్వర్యంలో నీలికుర్తి యువత నీలికుర్తి ప్రజల సహాకారంతో వీరసముద్రం చెరువు కబ్జా నుండి కాపాడాలని నిర్ణయించుకొని కబ్జాను తొలగించాలని సంవత్సరం పాటు పోరాటం చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరిపెడ ఎమ్మార్వో ఇరిగేషన్ శాఖ పంచాయతీ రాజ్ శాఖ కు పిర్యాదు చేసినాడు. సంవత్సరం క్రితం నీలికుర్తి వీరసముద్రం చెరువులో వేసిన అక్రమ మట్టి రోడ్డు ను తొలగించాలని ఇరిగేషన్ శాఖ కబ్జాదారునికి నోటిసులు ఇచ్చినా కబ్జా దారుడు పట్టించుకోలేదు

ఇటివలే ఎమ్మెల్సీ మల్లన్నకు సాయి చరణ్ పటేల్ విషయం తెలుపగా సంబంధింత అధికారులతో చరవాణి ద్వారా మల్లన్న మాట్లాడి అక్రమ రోడ్డు తొలగించాలి అని తీన్మార్ మల్లన్న చెప్పడంతో వీరసముద్రం చెరువు కబ్జా ను తొలగింపు పనులు మొదలు పెట్టారు అక్రమ రోడ్డు తొలగిస్తునందుకు నీలికుర్తి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా సాయి చరణ్ పటేల్ మాట్లాడుతూ నీలికుర్తి వీరసముద్రం చెరువులో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో అక్రమంగా చెరువును కబ్జా చేసి వేసిన మట్టి రోడ్డు తొలగించాలని గత సంవత్సరం నుండి పోరాడుతున్నాను ఈ రోజు అక్రమ రోడ్డు తొలగింపు పనులు మొదలు పెట్టినారు.

నాకు సహకరించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు

మహబూబాబాద్ కలెక్టర్ ఆధ్వద్ కుమార్ సింగ్ కు మరిపెడ ఎమ్మార్వో సైదులు కు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ

ధర్మం ఎప్పుడు గెలుస్తుంది అని అన్నారు




ఇన్ని రోజులు అక్రమ రోడ్డు తీసివేయని కబ్జాదారుని పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నీలికుర్తి వీరసముద్రం చెరువు బఫర్ జోన్ లలో వేసిన అక్రమ రోడ్డు తీయాలని ఇరిగేషన్ అధికారులు నోటిసులు ఇచ్చినా లెక్క చేయని కబ్జా దారునిపైన ఇరిగేషన్ శాఖ చట్ట పరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదో పంచాయతీ రాజ్ శాఖ ఇట్టి రోడ్డుకు అనుమతి ఇవ్వకుండానే అక్రమ రోడ్డుకు బిల్లులు ఏ విధంగా చేశారో అని ప్రశ్నించారు ఇట్టి విషయం పైన న్యాయం స్థానానికి కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళతాను అని అన్నారు నాకు కబ్జాదారుడి నుండి ప్రాణహాని ఉంది నాకు ఏమి జరిగినా పూర్తి బాధ్యత వీరసముద్రం కబ్జాదారునిదే త్వరలో మహబూబాబాద్ ఎస్పీ కు కూడా ఫిర్యాదు చేస్తానని అన్నారు

## ఇదేమన్నా స్కామా?

- నా క్లాస్ లో 99 శాతం మంది ఇండియన్లే
- అమెరికన్ స్టూడెంట్ ప్రశ్న
- ఇంతమంది అమెరికాలో చదివేందుకు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్న
- ఓ లోకల్ యూనివర్సిటీలో దాదాపుగా విద్యార్థులంతా విదేశీయులేనని వెల్లడి
- సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్‌లో అమెరికన్ల చర్చ



## మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..



- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది
- ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు.
- కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి - మిగతా3లో

# నిబంధనలకు విరుద్ధంగా కురుమూర్తి వెంకటేశ్వర స్వామి జాతరలో జోరుగా మద్యం విక్రయాలు

- భక్తులకు పీకల దాకా తెగ తాగించేస్తున్న ఎక్సైజ్ శాఖ
- - అధికారుల నిఘా లోనే మద్యం కల్తీ
- భక్తులకు కిక్కే కిక్కు మద్యం గుట్కా గంజాయి సారా కల్లు
- భక్తులకు ముఖ్య గమనిక 24 గంటలు మద్యం
- జోరుగా నడుస్తున్న జాతర బెల్టు షాపులు
- పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు
- పగలు రాత్రి తేడా లేకుండా ఏరులై పారుతున్న మద్యం
- బెల్టు షాపుల నిర్వాహకులకు కమీషన్ లపై సరఫరా చేస్తున్న వైన్స్ లు
- అన్ని తెలిసినా అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు
- ఆబ్కారీ శాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు
- మద్యం అమ్మకాలను ఖండిస్తున్న స్వామివారి భక్తులు మహిళా సంఘాలు ప్రజా సంఘాలు






**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 16:** తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మా పురం గ్రామ శివారులో వెలిసిన కురుమూర్తి వేంకటేశ్వరస్వామి జాతర లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది.అధిక ధరలకు బెల్టుషాపుల యాజమాన్యాలు జేబులు నింపుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు.శ్రీవారి జాతరలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టు షాపుల్లో పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటల వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారు.అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**దేవుడా దిక్కని వస్తే పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు**

పల్లె పట్టణ ప్రజలు పేదల తిరుపతి కురుమూర్తి స్వామిని ఇంటి దేవునిగా ఆరాధిస్తారు. దేవుని దర్శనానికి వచ్చి మొక్కులు చెల్లించుకోవడానికి వస్తే స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు అధికారులు భక్తుల సంసారాల్లో కుటుంబంలో మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నారని మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.

జాతరలో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలిసి భక్తులు జేబులోని సొమ్ము మొత్తం మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**మత్తుకు బానిసవుతున్న యువత..**

జాతర లో గల్లీ గల్లీ కో బెల్టు షాపు వెలుస్తుండడంతో యువకులు మద్యానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.అప్పులు చేసి మరీ అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు.

బెల్టు షాపుల్లో వేకువ జామున మద్యం దొరుకుతుండడంతో మండల వ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది.





**కాంగ్రెస్ పార్టీ హామీ.. హరి**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లోని బెల్టు దుకాణాలను ఎత్తి వేస్తామని హామీ ఇచ్చింది. బెల్టు దుకాణాలను ఎత్తివేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో విచ్చల విడిగా నిర్వహిస్తూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చిందని విమర్శలు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అడుగు అడుగునా బెల్టు దుకాణాలు మూసివేయాలని ఆదేశించినప్పటికీ తిరిగి మద్యం అమ్మకాలు ప్రారంభం కావడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. మద్యం అమ్మకాలను అధికారులు అడ్డుకోవాలని పలువురు మహిళ భక్తులు కోరుతున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

శ్రీవారి జాతరలో విచ్చల విడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.అబ్కారీ శాఖ అధికారుల ప్రోత్సాహంతోనే కురుమూర్తి జాతర లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా పట్టించుకోక పోవడంతో బెల్టుషాపుల నిర్వాహకులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిఘా లోనే మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి.కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు.వైన్ షాపులు,బెల్టు షాపులు నుంచి మామూళ్లు అందుకుంటున్న ఆబ్కారీ శాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగంగానే ప్రచారం జరుగుతోంది.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆడెపు బాలస్వామి




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 16:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గజ్వేల్ లో శనివారం నిర్వహించిన తొలి కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఆడెపు బాలస్వామి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ గతంలో మండల జిల్లా స్థాయిలో అనేక పదవులు చేపట్టి పద్మశాలి సంఘానికి చేదోడు వాదోడుగా నిలిచానని గుర్తు చేశారు. రాష్ట్ర సంఘం నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ప్రకటించారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘంలో ఆలేరు పద్మశాలీలకు దక్కిన చోటు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టిఆర్పిఎస్) గజ్వేల్ లో శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తొలి కార్యవర్గ సమావేశంలో ఆలేరు పద్మశాలి సంఘం నాయకులు చోటు దక్కించుకున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పాశికంటి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆడెపు బాలస్వామి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఆలేరు నాయకులు రాష్ట్ర స్థాయి పదవుల నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ను శాలువాతో సన్మానించి చేనేత మగ్గాన్ని బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చింతకింది సిద్ధులు నారాయణ సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా మరిపెడ పట్టణం

కాంగ్రెస్ పార్టీ యువ నేత నూకల అభినవ్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 16:** డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ పట్టణం రోజు రోజుకు పురోగమిస్తుందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఐకాన్ నూకల అభినవ్ రెడ్డి అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని మారుతి కార్ షో రూమ్ యాజమాన్యం ఆహ్వానం మేరకు న్యూ షిఫ్ట్ డిజైర్ నూతన మోడల్ కార్ లాంచింగ్ చేశారు ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసిన ఈ షో రూం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు, మరిపెడ పట్టణంలో ఇలాంటి కార్పొరేట్ షో రూమ్ లు భవిష్యత్తులో మరిన్ని ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఎప్పటికప్పుడు నూతన మోడల్ కార్లను అందుబాటులో ఉంచుతూ మారుతి షో రూమ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ యాజమాన్యం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగోత్ రాం లాల్, గంధసిరి అంబరీష మెంచు అశోక్ తేజావత్ భరత్ కుమార్ స్నేహ యూత్ సభ్యులు గుండాగాని బాబురావు గుండాగాని సుందర్ ఉప్పల సతీష్ రేఖా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల కేంద్రంలోని రెండు బంగారు నగల దుకాణాల్లో చోరీ





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 16:** మల్లాపూర్ మండల కేంద్రంలోని బంగార నగల దుకాణంలో చోరి తో మండల వ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బెజ్జారపు గంగాధర్ మరియు తుమ్మనపల్లి శ్రీనివాస్ లకు చెందిన బంగారు నగల దుకాణాల్లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నగల దుకాణం తాళాలు పగులగొట్టి షాపు లోకి చొరబడి 34 తులాల వెండి పట్ట గొలుసులు, వెండి మెట్టెలు ఇతర వస్తువులు ఎత్తుకెళ్లారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించారు. బెజ్జరాపు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు గొప్ప వరం





నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 16:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయ నిధి నుండి మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 125,126,131 డివిజన్ల కు చెందిన మల రావు, కర్రీ సత్యనారాయణ వీణా లక్ష్మమ్మ లకు 60,000/- ( ఆరవై వేల రూపాయలు ) మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి బోయిని వెంకటేష్ డివిజన్ అధ్యక్షులు లాయక్, గణేష్ నాయకులు జీవన్ రెడ్డి నరేందర్ రెడ్డి బుచ్చి రెడ్డి వేణు గౌడ్ గఫార్ మధుసూదన్ రెడ్డి, అజయ్ అరుణ్ ప్రశాంత్ రెడ్డి శ్యామల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎంటి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఛాంపియన్స్ ప్రకాష్ 11..







**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 16:** చింతల్ హెచ్ ఎంటి గ్రౌండ్ లో నిర్వహించిన హెచ్ ఎంటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఈనెల14,15 రెండు రోజులు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఈ పోటీల్లో 6 టీమ్ లు ప్రకాష్ 11, క్రేజీ ఫ్రెండ్స్, సంతు బ్లాస్టర్స్ , హెచ్ ఎంటి రైజర్స్, పటేల్ 11, మజిసా క్రికెట్ క్లబ్ జట్లు పాల్గొన్నాయి. మజిసా క్రికెట్ క్లబ్, ప్రకాష్ 11 జట్లు ఫైనల్ కు చేరాయి. శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హెూరాహెూరీగా జరగగా ప్రకాష్ 11 జట్టు విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో మజీసా క్రికెట్ క్లబ్ జట్టు నిలిచింది. టోర్నమెంట్ నిర్వాహకులు నాగరాజు ఫయాజ్ పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన జీడిమెట్ల సిఐ మల్లేశం ఫైనల్ మ్యాచ్ కు హాజరై మ్యాచు తిలకించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్ల కెప్టెన్ లు పాల్గొన్నారు.

## రెడ్డి పల్లి గ్రామంలో భారీగా గంజాయి పట్టివేత

గంజాయి కి బానిసలు అవుతున్న యువకులు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 16** :కరీంనగర్ జిల్లా వీణ వంక మండలం రెడ్డి పల్లి లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 1200 గ్రాముల గంజాయి లభించినట్లు వీణ వంక ఎస్సై తెలిపారు వీరిని విచారించిన అనంతరం వీరిపై కేసు నమోదు చేసి విలేకరుల సమావేశంలో జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, యువత ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడుతూ రాబోయే తరానికి మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా ఉండాలని హితవు పలికారు. నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గంజాయి చెడు వ్యసనాలకు అలవాటు పడిన వారిని వారిపై తగిన చర్యలు తీసుకొని చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ శంభీర్ పూర్ రాజు





షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 16 ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సంఘం సభ్యులు శంభీర్ పూర్ రాజు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

అదే విధంగా పలు శుభకార్యాలు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు

## ఇస్తానన్న బోనస్ 500 ఎక్కడా ? సన్న వడ్లు పండించిన రైతులకు భరోసా ఎది...?



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరె రమేష్

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 16:** సన్న వడ్లు పండించిన రైతులకు భరోసా కల్పించడం లేదని ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టి సీనియర్ నాయకులు అరె రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మండలం లోని వేములకుర్తి గ్రామంలో శనివారం బిజెపి నాయకులు కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందజేస్తామన్న హామీ నెరవేరలేదు రైతులకు ఎలాంటి విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వారిలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి శ్రీనివాస్ ఓబిసీ మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇంచార్జి కోటగిరి వెంకటస్వామి గుడ్ల నాగరాజు రైతులు దేశెట్టి రవి పందిరి పోషయ్య రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మెట్ పల్లి 1979 బ్యాచ్



## ఎస్సెఎస్సీ విద్యార్థులు సౌండ్ సిస్టమ్ వితరణ

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 17:** మెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1979 బ్యాచ్ ఎస్సెఎస్సీ పూర్వ విద్యార్థులు తమకు విద్యా బుద్దులు నేర్పిన పాఠశాలకు రూ.16 పదహారు వేల రూపాయిల విలువ గల సౌండ్ సిస్టమ్ అందించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఏటా పదవ తరగతి లో 10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన ఉత్తమ విద్యార్థులకు రూ.1116 చొప్పున నగదు బహుమతి స్వంతంగా అందిస్తానని కోట గంగాధర్ వంగరి మధు వేర్వేరుగా ప్రకటించారు. 45 ఏండ్ల క్రితం తాము చదివిన తరగతి గదిలో కూర్చొని ఎంతో అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడీ ఈ మనోహర్ బొమ్మ కంటి అనిల్ కోట గంగాధర్ పొహర్ హేమ చంద్ర ఎండి.రజీయొద్దీన్, బచ్చు వెంకట రమణ తోగిటి భూపాల్ రాజ

# పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు...

– జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 16 :** పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలని కాకతీయ విశ్వ విద్యాలయం జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం లోని జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ... నాలుగో స్థంభంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రచార, ప్రసార మాధ్యమాలపై ఉందని, ప్రజాస్వామ్య దేశాల్లో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రచార, ప్రసార మాధ్యమాలపై ప్రజల్లోనూ ఎన్నో ఆశలు, అంచనాలు ఉంటాయన్నారు. చాలా విషయాలను తమకు అర్థమయ్యే రీతిలో పత్రికలు వివరిస్తాయని ప్రజలు భావిస్తారని అందుకు అనుగుణంగా సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు పత్రికలు కీలక భూమిక పోషించాలని ఆయన సూచించారు. పత్రికలు లేని ప్రజాస్వామ్యాన్ని ఊహించలేమని, మనిషి జీవిత విధానాన్ని, ఆలోచన క్రమాన్ని సరైన మార్గంలో పెట్టగల శక్తి పత్రికలకు ఉందన్నారు. సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో పత్రికలు అద్వితీయమన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని అన్నారు. సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలపై రాస్తున్న కథనాలు జీర్ణించుకోలేని పాలకులు భౌతిక దాడికి దిగడం ముమ్మాటికి అది సమాజం పై దాడే అన్నారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సు మేరకు 1966 నవంబర్ 16 న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం నవంబరు 16 న జాతీయ పత్రిక దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. పత్రికలు నిజాన్ని నిర్భయంగా, స్వేచ్ఛగా, రాజకీయాలకు అతీతంగా వార్తలు ప్రచురించాలన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టు లపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. అనేక మంది జర్నలిస్టులపై రోజు రోజుకు ఏదో ఒక చోట దాడులు జరుగుతునే ఉన్నాయన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రజలు కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నో కష్టాల కోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు. కానీ అదే స్థాయిలో వారు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందన్నారు. తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నిజ నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ముందుంచుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ కంజర్ల నర్సింహా రాములు డాక్టర్ వంగాల సుధాకర్ డాక్టర్ మోటె చిరంజీవి ఈర్ల సురేందర్ జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను పర్మినెంట్ చేయాలని నిరసన




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 17 :**మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ముందర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నిరసన తెలియజేశారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని పర్మినెంట్ చేసేంత వరకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వమే ఒకటవ తారీకు నుండి 5 వ తారీఖు లోపు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని కార్మికుల పై పని భారాన్ని తగ్గించాలని బస్తీలు రోజు రోజుకూ పెరుగుతున్నందంన కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఇంట్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లాలో ఈ ఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని పై సమస్యలను పరిష్కరించకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు చేస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి బర్ల లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, యు శ్రీను, కే రమేష్, మధురమ్మ, వై నరసయ్య, టి సుమన్, సాయిలు, వాజిద్ తదితర కార్మికులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





– పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 16:** ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు,ఇది మన జీవన శైలిని మార్చే మార్గం అని బిఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆసుపత్రి 4 వ వార్షికోత్సవం సందర్భంగా పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25 వ డివిజన్ శ్రీ సాయినగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ లో జనరల్ మెడిసిన్స్ బిపి,మధుమేహం, ఆర్థోపెడిక్,కార్డియాలజీ, గ్యాస్ట్రో ఈఎన్ టి తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేసారు. బిఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ద్వారా పంచకర్మ ఆయుర్వేద వైద్య పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందవచ్చు. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయ పడుతుంది. నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గుదల వంటి సమస్యలను తగ్గించి మీ ఆరోగ్యాన్ని మెరుగు పరచడం తో పాటు అవసరమైన ప్రత్యేకమైన చికిత్సలు ఆయుర్వేదిక్ ఔషధాలు, మరియు జీవన శైలీ మార్పులు పొందగలుగుతారు అని అన్నారు. కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పురాతన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేయగలవు. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్ రవీందర్ రెడ్డి,విజయ్ మధుసూదన్ మోహన్ రెడ్డి రాజు వైద్యులు డాక్టర్ జయచందర్ డా.ఎస్.అజయ్ దుర్గా ప్రసాద్ డా.బి.శివ డా.విరాజిత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు -3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి

**34 కేంద్రాలలో 10 వేల 656 మంది**

**17 న రెండు సెషన్స్, 18 న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు 16** జగిత్యాల జిల్లాలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు.
ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో- ఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో- ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కో ఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్ మెంట్ నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్తా, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బంది నీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్ లు నవంబర్ 18 న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 10 వేల 656 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 34 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతకంతో తీసుకు వచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ ఫోన్, టాబ్స్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జ్యువెలరీ (మంగళ సూత్రం, గాజులు సంబంధ ఐటెం లు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని సూచించారు.

## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రి రామమూర్తి నాయుడు శనివారం కన్ను మూశారు. కొద్దిరోజుల కిందట అనారోగ్యానికి గురైన ఆయన, హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలిసింది. చిన్నాన్న ఆరోగ్యం విషయంలో తెలియగానే అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు మంత్రి లోకేష్. అసెంబ్లీ నుంచి నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. తీవ్ర అస్వస్థతో హైదరాబాద్‌లో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటి లేటర్‌పై చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసినట్లు నందమూరి రామకృష్ణ వెల్లడించారు. ఆయన మరణానికి సంతాపం ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న చంద్రబాబు.. సోదరుడి మరణవార్త తెలియగానే హైదరాబాద్‌కు బయల్దేరారు. ఏఐజీ హాస్పిటల్ రిలీజ్ చేసిన హెల్త్ బులిటిన్ ప్రకారం.. ఈ నెల 14న ఉదయం 8 గంటలకు రామమూర్తి నాయుడు కార్డియాక్ అరెస్ట్‌తో అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు రామ్మూర్తి నాయుడు మరణించినట్లు వైద్యులు స్పష్టం చేశారు. నారా కర్జురనాయుడు-అమ్మన్నమ్మ దంపతుల రెండో కుమారుడు రామ్మూర్తి నాయుడు. సీఎం చంద్రబాబుకు తమ్ముడు. టీడీపీలో చేరిన రామమూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. రామమూర్తి నాయడుకి ఇద్దరు పిల్లలు. ఒకరు హీరో రోహిత్ కాగా, మరొకరు గిరీష్.

## ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లాను భారత్ రప్పిస్తారా..? కెనడా విదేశాంగ మెలోనీ ఏం చెప్పారంటే..?



అరెస్టయిన ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌కు అప్పగించాలని కోరుతామని కేంద్రం చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఉగ్రవాదిని భారత్‌కు అప్పగిస్తారా? అని కెనడా విదేశాంగ మంత్రిని మెలోనీ జాలీని ప్రశ్నించగా.. ఈ విషయం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌లో మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఇటీవల అతన్ని కెనడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే, దల్లాను భారత్‌కు అప్పగించాలని కోరుతామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. మెలోనీ జాలీని భారత్ డిమాండ్‌పై ప్రశ్నించగా.. ఈ విషయం ఇంకా విచరణలోనే ఉందని.. దానిపై ఇప్పుడు ఏమీ చెప్పలేనన్నారు. భారత దౌత్యవేత్తల నుంచి ఏదైనా సమాచారం కోరితే వారితో మాట్లాడుతామని.. అప్పగింత విజ్ఞప్తిపై నిర్దిష్ట సమాచారం లేదన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ స్థాయిలో చర్చలు కొనసాగిస్తామన్నారు. కెనడాలో కాల్పుల కేసులో అర్ష్ దల్లా అక్టోబర్ 28న అరెస్టయ్యాడు. అర్ష్ దల్లా భారత్ నుంచి పరారై కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. అతనిపై హత్య, హత్యాయత్నం, దోపిడీ, ఉగ్రవాద చర్యలకు పాల్పడడం తదితర 50కిపైగా కేసులు నమోదయ్యాయి. మే 2022లో దల్లాపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. 2023 సంవత్సరంలో అర్ష్ దల్లాను భారత్ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతన్ని అప్పగించాలని గతంలో కెనడా ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది. భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో అర్ష్ దల్లా ఉదంతం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఇటీవల, కెనడాలోని హిందూ దేవాలయంపై ఖలిస్తాన్ తీవ్రవాదులు దాడి చేయగా.. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఘటనపై విమర్శలు గుప్పించారు.

# అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

**ముంబై :** మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు. మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు. ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ



అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు.
కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన (), శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (్రాఖ), అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ , ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. మహాయుతి కూటమిలో ఃఏఖ అత్యధికంగా 148 స్థానాల్లో పోటీ చేస్తోంది. షిండే వర్గానికి చెందిన శివసేన 85 స్థానాలలో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఔఅఖ వర్గం 55 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహా అఘాడీ వర్గంలో కాంగ్రెస్ 102 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన) 94 స్థానాల్లో, శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (్రాఖ) 85 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టింది. అఖిలేష్ యాదవ్ కు చెందిన ఎస్పీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టగా.. మిగతా పార్టీలు 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో




**న్యూయార్క్ :** వ్యోమనౌక అంటే వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లేది అనే అర్థం మారే అవకాశం ఉన్నది. వ్యోమనౌకను సూపర్‌ఫాస్ట్ విమానంగా వినియోగించేందుకు స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ కొత్త ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రపంచంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలని మస్క్ భావిస్తున్నారట. తన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ వ్యోమనౌక ద్వారా అంగారకుడిపైకి మనుషులను పంపించాలని ఇంతకాలంగా మస్క్ ప్రణాళిక. అయితే, భూమిపై మనుషల ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు రచిస్తున్నట్టు ఒక కథనం వెలువడింది. స్టార్‌షిప్ ద్వారా సాధారణ విమాన ప్రయాణ దూరాన్ని దాదాపు 2,200 శాతం తగ్గించొచ్చని మస్క్ భావిస్తున్నట్టు 'యూనిలాడ్ టెక్' వార్తాసంస్థ పేర్కొన్నది.

**గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..**

మొదట అమెరికాలోని న్యూయార్క్ నుంచి చైనాలోని షాంఘై మధ్య స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ ప్రణాళికలు రచిస్తున్నట్టు వార్తాసంస్థ తెలిపింది. ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ దూరం దాదాపుగా 14 గంటల 50 నిమిషాలు. స్టార్‌షిప్‌లో మాత్రం 39 నిమిషాల్లో చేరుకోవచ్చుట. గంటకు 27 వేల కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే సామర్థ్యం స్టార్‌షిప్ వ్యోమనౌకకు ఉంది. రెండో దశలో లండన్ నుంచి న్యూయార్క్‌కు, పారిస్ నుంచి న్యూయార్క్‌కు, ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు సైతం స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ భావిస్తున్నారట. ఇది కనుక అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం బాగా తగ్గి ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు కేవలం 40 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

# ఇదేమన్నా స్కామా?

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లిన విద్యార్థులపై అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం విపరీతంగా చర్చ జరుగుతోంది. ఇంతమంది ఇండియన్లు అమెరికాకు ఎందుకు వస్తున్నారని, డిగ్రీ కోసం కాకుండా అమెరికాలో ఉద్యోగం, వీసాల కోసం ప్రయత్నిస్తున్నారని యూజర్లు కామెంట్లు పెడుతున్నారు. అమెరికాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్ లో ఓ యువతి చేసిన పోస్టు ప్రస్తుతం చర్చకు దారితీసింది. అమెరికాలో పుట్టిపెరిగిన 26 ఏళ్ల యువతి నంటూ చెప్పుకున్న సదరు యూజర్.. తాను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ కోసం ఓ సాధారణ యూనివర్సిటీ కాలేజీలో చేరానన్నారు. తొలిరోజు క్లాసుకు వెళ్లినపుడు అక్కడున్న వారిని చూసి ఆశ్చర్యపోయానని వివరించారు. తన క్లాసులో 99 శాతం మంది విదేశీయులేనని, అందులోనూ ఇండియన్లేనని పేర్కొంది. ఆ యూనివర్సిటీ పెద్దగా పేరున్నదేమీ కాదని చెబుతూ.. ఇలాంటి కాలేజీలో ఇంతమంది విదేశీయులు చేరారంటే ఇదేమన్నా స్కామ్ అయి ఉంటుందా అని సందేహం వ్యక్తం చేసింది. ఇంతమంది ఇండియన్లు నిజంగా అమెరికాకు మాస్టర్స్ డిగ్రీ కోసమే వచ్చారా.. ఇక్కడ ఉద్యోగం సంపాదించుకుని, వీసా పొందాలని వచ్చే వారు చాలామంది నెలల తరబడి ఉద్యోగాల కోసం వెతుకుతున్నా దొరకడంలేదని చెప్పింది. ఎన్నో ఆశలతో వస్తున్న వారిలో చాలామంది యువతీయువకులు చివరకు బాధితులుగా మిగిలిపోతున్నారని సానుభూతి వ్యక్తం చేసింది. వారి పరిస్థితి చూస్తే, భవిష్యత్తుపై వారి ఆశలు వింటుంటే తనకు వారిపై జాలి కలుగుతోందని చెప్పింది. అదే సమయంలో క్లాస్



రూంలో వారి ప్రవర్తన సరిగా లేదని విమర్శించింది. ఓవైపు ప్రొఫెసర్ క్లాసు తీసుకుంటున్నా పలువురు విద్యార్థులు గట్టిగా మాట్లాడుతున్నారని, క్లాస్ రూంలో ఎలా ప్రవర్తించాలో వారికి తెలియదని ఎద్దేవా చేసింది. ఈ పోస్టుకు బదులిస్తూ.. అంతకుముందుతో పోలిస్తే ఇటీవలి కాలంలో అమెరికా వర్సిటీలలో చేరే భారత విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఓ యూజర్ చెప్పారు. ఎడ్యుకేషన్ లోన్లు సులభంగా లభించడంతో పాటు యూనివ ర్సిటీల దరఖాస్తు విధానాలను సరళీకృతం చేయడమూ ఓ కారణమేనని వివరించారు. కాగా, అమెరికా ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2022-23 విద్యాసంవత్సరంలో అమెరికాలోని వివిధ యూనివర్సిటీలలో చేరిన ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 2,68,923.. ఏటేటా దాదాపు ఇంతే మొత్తంలో భారత విద్యార్థులు అమెరికా వర్సిటీలలో చేరుతున్నారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

పొగమంచు ఏడుగురి ప్రాణాలు తీసింది. వీరిలో అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట కూడా ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ ఉదయం జరిగిందీ విషాదం. పొగమంచు కమ్మేయడంతో బాధితులు ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెళ్తున్న టెంపో కనిపించకపోవడంతో దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త జంటకు నిన్న సాయంత్రమే ఝార?ండ్‌లో వివాహమైంది. అనంతరం వాహనంలో ధామ్‌పూర్‌లోని వరుడి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ముందు వెళ్తున్న టెంపోను బలంగా ఢీకొట్టడంతో వాహనాలు రెండూ పక్కనే ఉన్న లోయలోకి పడిపోయాయి. ప్రమాద సమయంలో వధూవరులు, అత్తమామలు, వరుడి సోదరుడు సహా వాహనంలో 11 మంది ఉన్నారు. ప్రమాదంలో నవదంపతులతోపాటు వారి కుటుంబంలోని మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పొగమంచు కారణంగా దారి కనిపించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు ఈసీ నోటీసు

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ చర్యలకు దిగింది. రెండు ప్రత్యర్థి పార్టీలు చేసిన ఫిర్యాదులపై స్పందన తెలియజేయాలంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వేర్వేరుగా ఈసీ లేఖలు రాసింది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట లోగా వారి వివరణను తమముందు ఫైల్ చేయాలని ఆదేశించింది. జార్ఖాండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు నవంబర్ 11న బీజేపీ ఫిర్యాదు చేసినట్టు ఖర్గేకు రాసిన లేఖలో ఈసీ తెలిపింది. ఇదే తరహాలో నడ్డాకు కూడా ఈసీ లేఖ రాస్తూ, ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని నవంబర్ 13న కాంగ్రెస్ రెండు ఫిర్యాదులు చేసినట్టు తెలిపింది.

**ఫిర్యాదులివే...**

ఎన్నికలకు సిద్ధమైన మహారాష్ట్రలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగం గురించి తప్పుడు ఆరోపణలు చేశారని, రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని పేర్కొంటూ ఆయనపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రతినిధి బృందం నవంబర్ 6న ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను కలిసిందని, రాహుల్ తన ప్రసంగాల్లో రాష్ట్రాలను ఒకరిపై మరొకరిని ఉసిగొలిపే ప్రయత్నాలు చేశారని, అబద్ధాలు ప్రచారం చేశారని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నవంబర్ 11న మీడియాకు తెలిపారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం ఈసీకి రెండు ఫిర్యాదులు చేసింది. ఒకటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాగా, మరొకటి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై చేసింది. మహారాష్ట్ర, జారా?ండ్‌లో వీరు తప్పుదారి పట్టించే విభజన ప్రసంగాలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తీవ్రమైన ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడటంపై విచారణ జరపాలని ఈసీని కోరినట్టు జైరాం రమేష్ తెలిపారు. ఈసీకి కాంగ్రెస్‌కు రాసిన లేఖల ప్రతులను కూడా ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రెండు విడతల జారా?డ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తొలివిడత నవంబర్ 13న జరుగగా, రెండో విడత నవంబర్ 23న జరగాల్సి ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం ఒకే విడతలో నవంబర్ 20న జరగనున్నాయి. రెండు రాష్ట్రాల కౌంటింగ్ నవంబర్ 23న జరిపి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com